నమస్తే తెలంగాణ

ఆదిలాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.0⁰
కనిష్ఠం 5.7⁰

సోమవారం 1, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16

- ఎస్సీ యువతకు రుణాలు..
- కార్పొరేషన్‌లో రుణాల పండగ
- 2015-17 వరకు 2034 మందికి లబ్ధి
- యూనిట్లకు రూ.25.99 కోట్లు..
- ఈ ఏడాది 484 మంది రుణ గ్రహీతలు

వివరాలు 3 లో...



ఉపాధి జాతర

..పై చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి పేరు తలూరి ప్రకాశం. మావల మండలంలోని రాంనగర్‌లో నివాసం ఉంటున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. ఎస్సీ కార్పొరేషన్ రుణం తీసుకోకముందు సోడా బండిని అద్దెకు తీసుకొని ఉపాధి పొందేవాడు. 2015-16 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.2 లక్షల రుణానికి రూ.1.40 వేలు సబ్సిడీ మంజూరు చేశారు. వీటితో ప్రస్తుతం నాలుగు సోడా బండ్లను ఏర్పాటు చేసుకొని తనతోపాటు మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తున్నాడు. ప్రతినెలా రూ.20వేల నుంచి రూ.30 వేల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాడు. రాయితీ రుణాలు అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నాడు. ఇలా ఒక్క ప్రకాశమే కాదు.. జిల్లాలోని పలువురు ఎస్సీ కార్పొరేషన్ రుణాన్ని తీసుకొని వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు.

- ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ



'కొత్త' ఉత్సాహం..

- అంబరాన్నంటిన కొత్త ఏడాది సంబురాలు
- వాడవాడల్లో యువతీ, యువకుల కోలాహలం
- భారీగా జరిగిన వ్యాపారం

3



ఓ షాపు వద్ద సందడి

జిల్లా ప్రజలు 'కొత్త' ఉత్సాహంలో మునిగి తేలారు. పాత ఏడాదికి గుడ్‌బై చెబుతూ కొత్త సంవత్సరానికి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సాయంత్రం నుంచే యువతీ యువకుల కోలాహలం మొదలైంది. రాత్రి 12 గంటలకు వాడవాడనా కేక్‌లు కట్ చేశారు. యువతీ యువకులు రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. సినిమా పాటలకు స్టెప్పులేశారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ ఒకరికొరకు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఒక్కరోజులోనే మద్యం వ్యాపారులు, హోటల్, బేకరీ యజమానులకు భారీగా ఆదాయం సమకూరింది. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు చేపట్టారు.

- ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ



మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి కృషి

- విద్య, వైద్యం మెరుగుపరుస్తాం
- 'కిషన్ మిత్ర' హెల్ప్‌లైన్ ఏర్పాటు
- పథకాల అమలులో జిల్లా నంబర్ వన్
- కలెక్టర్ దివ్య దేవరాజన్
- శాంతి భద్రతల పరిరక్షణకు కృషి
- ఎస్పీ విష్ణు వారియర్

16

మహిళ ఆత్మహత్య



చిలుకవ్వ మృతదేహం

పెంబి : మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ పరిధిలోని గుమ్మెన గ్రామానికి చెందిన రోడ్డ చిలుకవ్వ క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకవ్వ భర్త నర్సయ్య అప్పుల బాధతో మద్యానికి బానిసయ్యాడు. రోజూ మద్యం సేవించి వస్తుండడంతో బాధను భరించ లేక చిలుకవ్వ ఆత్మహత్య చేసుకొంది. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఎస్సై సంజీవ్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

గుడిహత్నూర్ : మండలంలోని మన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శంభుగూడ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం నుంచి శనివారం రాత్రి బియ్యం అక్రమంగా తరలిస్తుండగా ఆ గ్రామ యువకులు పట్టుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ దుర్వ శోభ ఓ వ్యక్తి ద్వారా 40 కిలోల బియ్యం మన్నూర్ గ్రామానికి మోటారు సైకిల్‌పై తరలిస్తుండగా గ్రామ యువకులు కుమ్రం నాగోరావు, తొడసం సోనేరావు, గణేశ్‌కు అనుమానం రావడంతో ఏం తీసుకెళ్తున్నారని వెంబడించి ఆపి బియ్యంగా గుర్తించారు. వెంటనే స్థానికులకు సమాచారం అందించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సంబంధిత అధికారులకు సమాచారం అందించామని తెలిపారు. గతంలో కూడా ఇక్కడ పని చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ బియ్యం అమ్ముకుందని, గ్రామపెద్దలు ఆమెను హెచ్చరించి వదిలిపెట్టిన ఆమెలో మార్పురావడంలేదని కుమ్రం భీం ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు కుమ్రం శంభు, ప్రధాన కార్యదర్శి మెస్రం మారుతి, సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి

- నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు..
- జిల్లాలో తగ్గిన క్రైమ్ రేట్
- ఎస్పీ విష్ణు వారియర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వారియర్

నిర్మల్ క్రైం : జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెల్లి ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కృషి చేస్తామని ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ వివరాలను వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన నిర్మల్ జిల్లాలో గతేడాదికంటే క్రైమ్ రేట్ పూర్తిగా తగ్గిందని తెలిపారు. ముఖ్యంగా చైన్‌స్నాచింగ్, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్‌ల నిర్వహణతో మహిళలకు పూర్తి రక్షణ ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో లక్షా 24వేల 186 మొక్కలకు గాను లక్షా 90వేల 485 మొక్కలు నాటామని తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలకు చేరువ..

ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానంతో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు పలు సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు ఆరోగ్య శిబిరాలను నిర్వహించి శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశామని తెలిపారు.

తగ్గిన నేరాలు..

జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017లో మొత్తం 3,716 కేసులు నమోదు కాగా.. గతేడాది 4012 కేసులు నమోదయ్యాయి. గత ఏడాదితో పోల్చితే 2017లో కేసుల నమోదు శాతం తగ్గిందన్నారు. గతేడాది 13 హత్యలు జరుగగా ఈ ఏడాది 11 జరిగాయి. ఏడాది కాలంలో సాధారణ దొంగతనాలు 116 నమోదు కాగా 2017లో 83కి తగ్గిందన్నారు. ఈ ఏడాది 12 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. రేప్ కేసులు గతేడాది 14 నమోదు కాగా వాటి సంఖ్య 21కి పెరిగింది. చీటింగ్ కేసులు గతేడాది 81 నమోదుకాగా ఈ ఏడాది 61 జరిగింది. మహిళలపై దాడులు గతేడాది 283 జరగగా ఈ ఏడాది 31కి తగ్గింది. రోడ్డు ప్రమాదాలు 2016లో 490 నమోదు కాగా ఈ ఏడాది 327కు తగ్గాయని తెలిపారు. ఇందులో 91 మంది మృతి చెందగా.. 236 మంది గాయాలతో బయటపడ్డారని వివరించారు.

గుడుంబా, గుట్కా విషయంలో జిల్లావ్యాప్తంగా అనేక దాడులు చేపట్టడంతో వీటి కేసుల సంఖ్య విపరీతంగా పెరిగింది. గతేడాది 69 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 88కి పెరిగింది. గుట్కాకు సంబంధించి గతేడాది 24 కేసులు నమోదు కాగా ఈ ఏడాది వీటి సంఖ్య 147 పెరిగింది. గంజాయికి సంబంధించిన కేసులు గతేడాది మూడు నమోదు కాగా ఈఏడాది రెండుకు తగ్గింది. మిస్సింగ్ కేసులు గతేడాది 79 నమోదు కాగా ఈ ఏడాది 137కు పెరిగింది. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు కాగా రెండు వాహనాలను సీజ్ చేశామన్నారు. 424 ట్రాక్టర్లకు జరిమానా రూపంలో వీటి ద్వారా రూ. 14,97,500 ఆదాయం వచ్చింది. ఎంవీ యాక్టు 2016లో రూ. 56,209 కేసులు నమోదుకాగా ఈ ఏడాది 50,402 కేసులు నమోదయ్యాయి. జరిమానా రూపంలో రూ. 66,46,980 ఆదాయం సమకూరింది. డ్రంకెన్ డ్రైవ్ కేసులు గతేడాది 436 నమోదు కాగా ఈ ఏడాది 416కు తగ్గింది. మట్కా గతేడాది 11 కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఒక కేసు నమోదైంది. పేకాటలో గతేడాది 85 కేసులు నమోదై 441 మంది అరెస్టు కాగా ఈ ఏడాది 85 కేసులు నమోదై 441 మంది అరెస్టు అయి వీరి వద్ద నుంచి రూ. 6,25,562 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. బహిరంగ ధూమపానం కేసులు గతేడాది 448 నమోదు కాగా 391 మందిని అరెస్టు చేశామన్నారు. ఈ ఏడాది 308 నమోదు కాగా 308 మందిని అరెస్టు చేసి రూ.31,050 వసూలు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్‌స్టేషన్ రికార్డుల డిజిటలైజేషన్‌లో భాగంగా నిర్మల్ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం దక్కడం పోలీసుల పనితీరుకు నిదర్శమని చెప్పారు.

బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం



బాధితులను పరామర్శిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్ : దైవ దర్శనానికి వెళ్తూ ఘోర రోడ్డు ప్రమాదానికి గురై పట్టణంలోని అల్లం నర్మదతో పాటు ఆమె మనువరాలు నందిని మరణించిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులతో కామారెడ్డి జిల్లా పెద్దగుట్టకు వెళ్తుండగా నిజామాబాద్ జిల్లా మక్లూర్ వద్ద వీరు ప్రయాణిస్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో నర్మద, నందిని మరణించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం రాత్రి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని రకాల అండగా ఉంటామని చెప్పారు. తక్షణ సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కూడా ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటామని, డబుల్ బెడ్‌రూం ఇంటిని నిర్మించి ఇస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ధర్మాజి రాజేందర్, కౌన్సిలర్లు అయ్యన్నగారి రాజేందర్, ఎస్పీ రాజు తదితరులు ఉన్నారు.

జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం





అగ్నికి ఆహుతైన ఫ్యాక్టరీలోని ఓ యంత్రం, మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని కృష్ణ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఫ్యాక్టరీలోని జిన్నింగ్ విభాగంలో పత్తి వేరు చేసే క్రమంలో మెకానికల్ స్పార్క్ సమస్య ఏర్పడి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జిన్నింగ్ మిల్లులోని బెల్ట్‌తో యంత్ర పరికరాలు దెబ్బతినగా.. కొంత మేర పత్తి నిల్వలు దగ్ధమయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన ఫ్యాక్టరీ సిబ్బంది నిల్వ ఉంచిన నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ. రెండు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక శాఖ అధికారి చరణ్ కుమార్ తెలిపారు.

7న ముస్లిం పర్సనల్ లాపై సమావేశం



సభాస్థలిని పరిశీలిస్తున్న నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : ముస్లిం పర్సనల్ లా పై ఈనెల 7న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఐఎం జిల్లా ఇన్‌చార్జి (మున్సిపల్ వైస్ చైర్మన్) ఫారుఖ్ అహ్మద్ పిలుపునిచ్చారు. సభ స్థలం ఈద్గా మైదానాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం పర్సనల్ లా పై మాట్లాడేందుకు ముఖ్య అతిథులుగా హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసాదొద్దీన్ ఓవైసీతో పాటు జమాతే ఇస్లామి హింద్‌కు చెందిన నాయకులు హాజరవుతారని చెప్పారు. జిల్లాలోని ముస్లిం, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అఫీస్ మంజూర్, యూనిస్ బేగ్, షేక్ సలీం, రోహిత్, షాహిద్ ఖాన్, పలువురు ఎంఐఎం పార్టీ నాయకులు, జమాతే ఇస్లామీ హింద్ నాయకులు ఉన్నారు.

'ఉపాధి' జాతర

- ఎస్సీ యువతకు రుణాలు..
- కార్పొరేషన్‌లో రుణాల పండుగ
- 2015-17 వరకు 2034 మందికి లబ్ధి
- యూనిట్లకు రూ.25.99 కోట్లు..
- ఈ ఏడాది 484 మంది రుణ గ్రహీతలు


లబ్ధిదారుకు కారు తాళం చెవి అందిస్తున్న మంత్రి (ఫైల్)



ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం



రాయితీ రుణంతో కొనుగోలు చేసిన కారుతో రవి కుమార్ (ఫైల్)

ఎదులాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భారీ రాయితీతో కూడిన యూనిట్లను మంజూరు చేసేం ది. యూనిట్లను నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారికి అండగా ఉండి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తోంది. గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వలేని రీతిలో అధిక శాతం రాయితీ రుణాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. రూ.లక్ష యూనిట్‌కు 80 శాతం, రూ.1-2 లక్షల యూనిట్‌కు 70 శాతం, రూ.2-10 లక్షల యూనిట్‌కు 60 శాతం రాయితీ రుణాలు ప్రభుత్వం అందిస్తోంది. 2017-18 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 484 యూనిట్లు మంజూరు కాగా.. రుణాలు మొత్తం రూ.6.52 కోట్లు గ్రౌండింగ్ కావాల్సి ఉంది. భారీగా రాయితీలు రావడంతో నిరుద్యోగుల ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయి. దీంతో వారి కుటుంబాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ఇప్పటి వరకు 2034 మందికి లబ్ధి..

ఎస్సీ నిరుద్యోగులకు కార్పొరేషన్ ద్వారా 2015-16, 2016-17 ఆర్థిక సంవత్సరాల్లో 2034 మందికి రూ.25.99 కోట్ల సబ్సిడీ కేటాయించారు. రుణాల మంజూరులో ప్రభుత్వం పారదర్శకతను పాటిస్తోంది. అర్హులైన లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో రిజిస్టేషన్ చేసుకున్న తర్వాత గ్రామసభలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను సంబంధిత ఎంపీడీవో లాగిన్‌లో నమోదు చేస్తోంది. ఆ తర్వాత అక్కడి నుంచి ఎస్సీ కార్పొరేషన్ లాగిన్ లోకి వస్తుంది. కార్యాలయం లాగిన్ నుంచి హైదరాబాద్‌లో ముఖ్య కార్పొరేషన్ కార్యాలయానికి నివేదికను పంపిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారులకు నేరుగా వారి అకౌంట్లలో సబ్సిడీ జమ చేస్తారు. ఇప్పటివరకు 2034మంది లబ్ధిదారులు ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్, చిరు వ్యాపారులు, మహిళల కోసం చీరలు, బ్యాంగిల్స్ స్టోర్, డ్రెస్ మెటీరియల్, టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్, ఫొటోగ్రఫీ, వెల్డింగ్‌షాపు, కూరగాయలు తదితర వ్యాపారాలు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. గ్రౌండింగ్ అయిన రుణాలను ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వారిని నేరుగా ఇంటికి వెళ్లి వ్యాపారం పెట్టుకున్న చోటికి వెళ్లి పరిశీలిస్తున్నారు. రుణాలు ఇవ్వకముందు పరిస్థితి, ప్రస్తుత పరిస్థితి వివరాలను వీడియో చిత్రీకరణ చేస్తున్నారు.

ఈ ఏడాది 484మందికి అవకాశం..

2017-18 ఆర్థిక సంవత్సరంలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని గ్రామసభ, మున్సిపల్ సభ ద్వారా ఎంపికైన 484 మందికి రూ.6.52 కోట్లు రాయితీ అందించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రుణాల మంజూరులో గ్రామ, మండల, మున్సిపాలిటీ అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని మండలాల నుంచి 386 ప్రతిపాదనలు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. మిగితా ప్రతిపాదనలు త్వరలో అందిస్తే రాయితీ నగదును లబ్ధిదారుల అకౌంట్‌లో జమ చేసే వీలుంటుంది. దళితబస్తీలో రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లా ముందంజలో ఉండగా.. రుణాల పంపిణీలోనూ జిల్లా ముందంజలో ఉండేందుకు కార్పొరేషన్ అధికారులు కృషి చేస్తున్నారు.

దళారులతో జాగ్రత్త..

రుణాలు ఇప్పిస్తామని కొంత మంది దళారులు లబ్ధిదారులను మోసం చేసే ప్రయత్నం చేస్తుంటారు. గతంలో రుణాలు ఇప్పిస్తామని లబ్ధిదారుల నుంచి రూ.లక్షకు రూ.20వేల చొప్పున వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారులకు గాలం వేయడానికి దళారులు పావులు కదుపుతున్నారు. లబ్ధిదారులు దళారులను నమ్మకుండా నేరుగా ఆన్‌లైన్‌లో రిజిస్టేషన్ చేసుకొని గ్రామసభ, మున్సిపాలిటీల్లో ఎంపిక కావాల్సి ఉంటుంది. ఎంపికైన వారికే రుణాలు మంజూరవుతాయి. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌లో బోగస్ బ్యాంకర్ల సంతకాలతో కొన్ని రుణాల పత్రాలు గుర్తించిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

అర్హులకే రుణాలు..



ఎస్సీ నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ ద్వారా రూ.లక్షకు 80వేలు రాయితీ అందిస్తున్నాం. అర్హులను గుర్తించి వారికే రుణాలు మంజూరు చేస్తున్నాం. లబ్ధిదారులు పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలి. గ్రామ, మండల, మున్సిపాలిటీ రుణాల మంజూరులో పారదర్శకతను పాటిస్తున్నాం. దళారులు రుణాలు ఇప్పిస్తామని లబ్ధిదారులను మభ్య పెడుతూ ఉంటారు. అలాంటి వారిని నమ్మకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి.

- ఎన్.శంకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

'కొత్త' ఉత్సాహం..

- అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబురాలు
- వాడవాడనా వేడుకలు
- ఒక్కరోజులో భారీగా జరిగిన వ్యాపారం


స్వీటు బాక్సులు


చికెన్ టిక్కాలు రెడీ..

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : జిల్లాలో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2017 సంవత్సరానికి స్వస్తి పలుకుతూ 2018 సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆదివారం అర్ధరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబురాలకు ఉదయం నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జిల్లా కేంద్రంతో పాటు పలుగ్రామాల్లోని యువతీ యువకులు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన సంఘాల వారు రాత్రి 12 గంటలకు కేక్‌లను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ కేరింతలు కొట్టారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రత్యేక వంటకాలు చేసుకొని సహపంక్తి భోజనాలు చేశారు. సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేశారు.


కేకులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

పెద్ద ఎత్తున వ్యాపారం..

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బేకరీ యజమానులు ఆకర్షణీయంగా కేకులను తయారు చేశారు. పోటాపోటీగా ఆఫర్లు ప్రకటించి విక్రయాలు చేశారు. పట్టణంలోని తెలంగాణ చౌక్, ఆర్టీసీ బస్టాండ్, వినాయక్ చౌక్, దేవిచంద్‌చౌక్, గాంధీచౌక్, అంబేద్కర్‌చౌక్, శివాజీచౌక్, ఠాకూర్ హోటల్, గంజీరోడ్, పలు ప్రాంతాల్లో రోడ్లపై దుకాణాలను ఏర్పాటు చేసి కేకులను విక్రయించారు. పట్టణంలో పలు కూడళ్లు జన సంద్రంగా మారాయి. చికెన్, మటన్ సెంటర్ల వద్ద ప్రజలు బారులు తీరారు. చికెన్ సిక్స్‌టిఫై, చికెన్ లాలిపప్, లెగ్‌పీస్, మటన్ మంచూరియా, చికన్ కబాబ్, మటన్ కబాబ్, బిర్యానీలను తయారు చేశారు. కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక ఆఫర్లను ఇచ్చారు. వివిధ రకాల వంటకాలు చేసి రూ.60 నుంచి రూ.120కి ప్లేట్ చొప్పున విక్రయించారు. దీంతో ఒక్క రోజులో కోట్ల రూపాయల వ్యాపారం జరిగింది.

స్నేహితులకు, బంధువులకు శుభాకాంక్షలు..

2017కు వీడ్కోలు పలుకుతూ 2018సంవత్సరాన్ని స్వాగతిస్తూ అర్ధరాత్రి 12గంటల తర్వాత ప్రజలు బంధు మిత్రులకు ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సెల్ఫీలు దిగుతూ స్నేహితులకు గ్రూప్ వాట్సాప్‌లో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ ద్వారా నూతన టెక్నాలజీని వినియోగిస్తూ ఇతర దేశాల్లో ఉన్న బంధువులకు, స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


కేరింతలు కొడుతున్న చిన్నారులు


వంటకాలు తయారు చేస్తున్న వ్యాపారి


స్వీట్లు తినిపించుకుంటున్న సొసైటీ సభ్యులు

ఘనంగా బీర్సాముండా జయంతి వేడుకలు



బీర్సాముండా చిత్రపటానికి పూజలు చేస్తున్న ఆదివాసీలు

భీంపూర్ : పోరాటయోధుడు బీర్సాముండా ఆదివాసీలకు ఆరాధ్యదైవమని వక్తలు కొనియాడారు. బీర్సాముండా 142వ జయంతి వేడుకలను ఆదివారం భీంపూర్ మండలం కరంజి (టి) పంచాయతీలోని కరణ్‌వాడీలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పరిసర గ్రామాల గుస్సాడీ నృత్యాలతో గోండు, కొలాం గిరిజనుల ప్రదర్శనలు అలరించాయి. ఆదివాసీల్లో మరింత ఐక్యత అవసరమని ఈ సందర్భంగా కుమ్రం భీం ఆశయ సాధన కమిటీ కన్వీనర్ గెడాం వినోద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేయూతనిస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని సూచించారు. తెల్లనివన్నీ పాలని నమ్మే ఆదివాసీలు అమాయకులని హక్కుల సాధనకు శాంతియుత ఉద్యమం కొనసాగుతుందని మడావి రాజు అన్నారు. తాంసి, భీంపూర్, తలమడుగు, ఆదిలాబాద్ మండలాల నుంచి ఆదివాసీలు హాజరయ్యారు. బీర్సాముండా జీవిత చరిత్ర నాటిక ప్రదర్శింయారు. కార్యక్రమంలో సర్పంచి ఎం.లక్ష్మి, ఎంపీటీసీ పి.మంగళ, ఆత్మ డైరెక్టర్ జి.నరేందర్, జిల్లా రైతు సమితి సభ్యుడు ఎం.కల్చాప్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు కొడిమెల దేవారెడ్డి, మల్లేశ్, టీఆర్ఎస్ నాయకులు లస్మన్న, ఆకటి నరేందర్‌రెడ్డి, దేవరావ్, నిమ్మ వేణు, మేకల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు సర్వం సిద్ధం



కేకులు కొనుగోలు చేస్తున్న యువకులు

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం చేసుకున్నారు. 2018 సంవత్సరానికి స్వాగతం పలుకడానికి యువతీ, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం బోథ్‌లో వెలిసిన కేక్ సెంటర్లలో కేకులు కొనుగోలు చేశారు. మరికొంత మంది పటాకులు కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచారు. అక్కడక్కడ షామియానాలు వేసుకుని డీజే సౌండ్ సిస్టం బాక్సులు పెట్టుకుని అర్ధరాత్రి వరకు నృత్యాలు చేయడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. అర్ధరాత్రి 12 దాటాక కేకులు కట్ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు.

గ్రామాల్లో సందడి

భీంపూర్: ఆంగ్ల సంవత్సరాది ఆగమన వేళ తాంసి, భీంపూర్ మండలాల్లోని గ్రామాల్లో యువత సందడి మొదలైంది. సగటు గ్రామీణ రైతు, ఇతర జీవనోపాదుల వారు తెలుగు సంవత్సరాదిగా ఉగాదినే భావిస్తారు. యువత మినహా ఇతర వర్గాల్లో డిసెంబరు 31. జనవరి 1 ప్రభావం ఏమాత్రం కనిపించలేదు. ఇదిలాఉంటే గ్రామాల్లో కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో అపశృతులు దొర్లకుండా రెండు మండలాల పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. అనుమతిలేని బెల్టుషాపులు, మహారాష్ట్ర దేశీదారు అక్రమ రవాణాపై కన్నుపెట్టారు. మద్యం తాగి మోటార్‌సైకిళ్లు నడపడం ప్రమాదకరమని ఎస్సైలు రాజు, మల్లేశ్, ఏఎస్సై గంగాధర్, రైటర్ దశరథ్ సిబ్బందితో కలిసి యువతకు అవగాహన కల్పించారు.

వైన్ షాపులను తనిఖీ చేసిన సీఐ

బోథ్, నమస్తే తెలంగాణ : బోథ్‌లోని వైన్ షాపులను ఆదివారం ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ సీహెచ్ రాజమౌళి తనిఖీ చేశారు. తిరుమల, శివగంగా వైన్ షాపుల్లోని మద్యం నిలువలను అడిగి తెలుసుకున్నారు. పాత స్టాక్ ఉంటే పాత ధరలకే అమ్మాలని ఆదేశించారు. 2017 సంవత్సర ముగింపు వేడుకలు ఉన్నందున నిర్ణీత సమయానికే దుకాణాలు మూసి వేయాలని సూచించారు. ఎస్సై అరుణ్‌కుమార్ ఉన్నారు.



మద్యం బాటిళ్లను పరిశీలిస్తున్న సీఐ

భీంపూర్ ఎస్సైకి సీఐగా ఉద్యోగోన్నతి



మల్లేశ్

భీంపూర్ : భీంపూర్ ఎస్సై కె.మల్లేశ్‌కు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. కొత్త మండలముగా భీంపూర్ అవతరించిన తరువాత నూతన పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మల్లేశ్ శాంతిభద్రతల పరిరక్షణలో శ్రద్ధ చూపి అధికారుల మన్ననలను పొందారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలతో స్నేహభావంతో ఉంటూ వివాదరహితుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆయనను ఆదిలాబాద్ స్పెషల్‌బ్రాంచి సీఐగా నియమించారు. సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఉట్నూర్

ntnews.com ntadilabad.com


మెరుగైన విద్యను అందించాలి

చదువులో వెనుక బడిన విద్యార్థులపై దృష్టి సారించాలి

ఇంద్రవెల్లి : గ్రామీణ ప్రాంతంల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని ఎంవీ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నర్సిహులు, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యుడు మిర్జా యాకుబ్‌బేగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని ముత్నూర్, సమక, తుమ్మగూడ పాఠశాలలో ఎంవీఎఫ్, సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించామన్నారు. పాఠశాలలకు చెందిన 4, 5వ తరగతికి చెందిన విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించగా ఛాయచిత్రాలను చుసి వాటి పేర్లను కూడా సరిగ్గ రాయలేకపోయారని అన్నారు. కిందిస్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందకపోవడంతో విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెందలేదని అ న్నారు. ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థుల కోసంఅనేక సంక్షే మ పథకాలు అమలు చేస్తోందన్నా రు. నిర్వహణ సరిగా లేకపోవడంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందడంలేదన్నా రు. 2009 లో బాలల ఉచి త నిర్బంద విద్యాహక్కు చట్టం అమలోకి వచ్చిందని, 2010, ఏప్రిల్26న రాష్ట్రపతి అమోదం పొందినా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. విద్యాహక్కు చట్టం ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. సీఆర్‌పీసీ జిల్లా కన్వీనర్ తొడసం చంపత్‌రావ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ సభ్యుడు యాకుబ్‌బేగ్



విద్యార్థులను పరిశీలిస్తున్న దృశ్యం


పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కచ్చకాయల వీరయ్య అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలను, ఉద్యోగోన్నతులను చేపట్టాలన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో రెగ్యూలర్ క్లర్క్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బండి విజయ్‌కుమార్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా మండల అధ్యక్షుడు గడ్డం ప్రకాశ్, నాయకులు రాజన్న, జాదవ్ సంజయ్, ఆడే సురేందర్, ప్రేమ్‌దాస్, జాదవ్ విలాస్, సంతోష్ పాల్గొన్నారు.

జాతర ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



ఖాందేవ్‌కు మొక్కుతున్న ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్

నార్నూర్ : మండలంలో ఈ నెల 2వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఖాందేవ్ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయాన్ని ఆయన సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. జాతర నిర్వహించు విధానాన్ని తొడసం వంశీయులు భీంరావ్, గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తుల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నరా.. ఏవైనా ఇబ్బందులు ఉన్నయా అని అడిగి తెలుసుకున్నారు. ఆడపడుచు నాటు నువ్వుల నూనే తాగే ప్రత్యేకతను డీఎస్పీకి వివరించారు. జాతర సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలన్నారు. సమస్యలుంటే నేరుగా పోలీసుల దృష్టికి తేవాలన్నారు. అనంతరం జంగుబాయి దర్శనానికి వెళ్తున్న భక్తులతో మాట్లాడారు.. సంస్కృతీ, సంప్రదాయాలు గొప్పవన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపిస్తూ ఉన్నత చదువులు చదివించేలా చూడాలని పోషకులకు సూచించారు. నార్నూర్ ఎస్సై కదిరే శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

టీకాలు వేయించాలి

బోథ్, నమస్తే తెలంగాణ : రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని పొచ్చెర గ్రామ సర్పంచి గడ్డం దివాకర్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని పొచ్చెర గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 580 ఆవులు, గేదెలు, ఎద్దులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పశు సంపదను కాపాడేందుకు ఉచితంగా టీకాలు వేయిస్తుందన్నారు. రైతులంతా తమ పశువులకు టీకాలు వేయించాలని కోరారు. డాక్టర్ పీ సుశీల్‌కుమార్, జేవీవో ఉమారాణి, రిటైర్డు జేవీవోలు దశాగౌడ్, విశ్వనాథం, సిబ్బంది బీబీసింగ్, మహేశ్, రమేశ్, లచ్చన్న, అరవింద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రీయల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

BHASHYAM DEVELOPERS PVT.LTD.
ఘట్కేసర్ Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved
• ఎంట్రీపీటీ, ప్లాన్స్, ఐటీ సెక్టార్ కెనెక్ట్ చంగి 1.5 కి.మీ.
• 24x7 సెక్యూరిటీ, 4 కి.మీ. దూరంలో MMTS రైల్వే స్టేషన్, ...
9849588299

ఆదిభట్ల, నాదర్‌గుల్, బొంగ్లూరు, మంగళ్‌పల్లి, ... ప్రాంతాలలో ప్లాట్లు, భూములు, ఇళ్ళు కొనడానికి, అమ్మడానికి సంప్రదించండి.
WANTED DEVELOPMENT SITES
అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056, 79816 16367

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు ఆనుకొని DTCP అప్రూవ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont: 8885731233 9948033142

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి జిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

APPROVED LAYOUT
L.P.No.: 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★1) కుళాయిలలో నీరు తక్కువగా వస్తుంటే 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★యాదాద్రిలో 699 రూ॥కే చ॥గ॥ (ఫిక్స్) 300/500 గ॥ ప్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి॥ + 10సం॥ ఫ్రీ ప్లాంటేషన్) మెత్కూర్ రోడ్, WGL హైవే, క్లి॥ టై॥. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్పా॥ రి॥ లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూప్ ఆఫ్ కం॥ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A॥ సూ॥ వై॥, హెల్పర్స్, కం॥ ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ॥ 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం॥. Ph: 7386391353
NT: 195319

★తాగుడు (అల్కహాల్) & సిగరెట్, గుట్కా, మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో॥ మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★జనగాం సిటీలో 1000 చ॥గ॥ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో ప్లేసింగ్ పార్ట్‌నర్‌గా పెట్టబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర॥. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ॥ 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాన్స్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★మిన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె॥గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో॥ ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్, గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

JB'S SERENE CITY
hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హా॥ కీపింగ్ -11వేలు. 8గం॥లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను
★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph: 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★కలింనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేశేశ్వర్ కాలేజ్ దగ్గర్లో 605 గ॥ స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా॥ బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd
Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ॥, అన్ని డె॥తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర॥
NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం॥ రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి॥ డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమనగల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ॥ 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయాణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144.
NT-186362

★శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు క్షుద్ర పూజలు చేయబడును. సెల్: 9949243621.
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622.
NT-186362

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★1) కుళాయిలలో నీరు తక్కువగా వస్తుంటే, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వస్తుంటే AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపుల్లో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైప్రెషరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం॥ 9959875653/ 8885444432.
NT-186362

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహ్‌లన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెటర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధానతత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనీస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖీ

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టు స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యూరోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మీథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజెనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1



వెల్‌కమ్ టూ 2018

- నేటి నుంచి కొత్త జీవితం ఆరంభిద్దాం
- నూతన ఆలోచనలకు శ్రీకారం చుడదాం

2017 సంవత్సరం నిన్నటితో ముగిసింది. నేటి నుంచి 2018 సంవత్సరంలోకి అడుగుపెట్టాం. నూతన సంవత్సరాన్ని జీవితానికి అనుకూలంగా తీర్చిదిద్దికునేందుకు నడుం బిగిద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యాలను చేరుకునేలా ముందుకు సాగుదాం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం, కార్య సిద్ధి కోసం అహర్నిశలు పాటుపడడం, ఓటమి ఎదురైనా నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా మరింత పట్టుదలతో ముందుకుసాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడనాలి. అందుకు తగినట్లు కార్యాచరణ రూపొందించుకోవాలి.

-కడెం



డైరీ రాయడం

డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీ లోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏ రోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడంతో మన జ్ఞాపకాలను అక్షరరూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.



మొబైల్ ముఖ్యమే కానీ..

సెల్‌ఫోన్ మన జీవితంలో తప్పనిసరిగా మారింది. కానీ, అదే మనకున్న సమయాన్ని వృథా చేస్తుందన్న విషయాన్ని గమనించాలి. గతంలో మాములు సెల్‌ఫోన్లతో స్నేహితులతో మాట్లాడడం మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్లు దర్శనమిస్తున్నాయి. ఫేస్‌బుక్, వాట్సప్, గేమ్స్, ఇతర యాప్స్ ఉన్న సమయాన్ని కాస్తా హరించివేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో సాంకేతికత వాడుకోవడం ముఖ్యమే. అయినా అది మనకు ఎంత వరకు అవసరమో గుర్తించాలి. ఆ మేరకే సెల్‌ఫోన్ ఉపయోగించాలి.



దురలవాట్లు వదిలేద్దాం

గడిచిన సంవత్సరంలో అలవాట్లు అత్యవసరంగా మారి మన జీవితాన్ని శాసించే స్థాయికి తెచ్చిన చెడు అలవాట్లకు గుడ్‌బై చెప్పేందుకు జనవరి ఫస్ట్‌ను వేదికగా ఉపయోగించుకోవాలి. మనసుకు, శరీరానికి హాని కలిగించే మద్యం, మత్తు పానీయాలు, సిగరెట్, గుట్కా తదితర దురలవాట్ల నుంచి దూరంగా ఉండేందుకు ఈ రోజు నుంచే నిర్ణయం తీసుకుందాం. వాటిని ముట్టబోమని ప్రతినబూనుదాం.



వేకువజామున లేద్దాం..

మత్తు వదలరా... నిద్దుర మత్తు వదలరా... అనే గీతాన్ని గుర్తుకు తెచ్చుకొని వేకువజామునే నిద్రలేచే కొత్త అలవాటు చేసుకుంటే మంచింది దీంతో ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడం, మానసిక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అలవాటయ్యాక అది మనకెంతో మేలు చేస్తుంది.



సమయ పాలన పాటించడం

మనలో బోలెడంత నైపుణ్యం ఉండొచ్చు. వ్యాపారంలో చేయి తిరిగి ఉండొచ్చు. అయితే సమయ పాలన లేకపోతే ఎంచుకున్న పనిలో రాణించడం కష్టం. సమయం మనకు ఎంత ముఖ్యమో మిగతా వారికీ అంతేనన్న సంగతి మరిచిపోకూడదు. పనులు వాయిదా వేసుకునే విధానానికి స్వస్తి పలికి ఏరోజు పని ఆరోజు చేయడం అల వర్చుకోవాలి.



క్యాలెండర్‌కు పెరిగిన ప్రాధాన్యం..

క్యాలెండర్ మనిషి బుద్ధితో పుట్టింది. దానితోనే పెరిగింది. బుద్ధి చేసే ప్రయోగాలన్నింటికీ ముడి సరుకుగా మారింది. చివరికు ఆ బుద్ధి జీవినే నడిపిస్తుంది. తేదీ, తిథి, వారం, నక్షత్రం ఏదీ కావాలన్నా మన చూపు క్యాలెండర్ వైపు మళ్లడం సహజంగా మారింది.

క్యాలెండర్ ఆవిర్భావం ఇలా..

ప్రతి ఉత్సవానికో చరిత్ర ఉటుంది. అలానే కొత్త ఏడాదికి ఉన్న చరిత్రను ఓసారి చూద్దాం. కొత్త సంవత్సర వేడుకలకు నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. జనవరి ఒకటిన కొత్త ఏడాది ప్రారంభంగా భావిస్తూ జూలియస్ సీజర్ కాలం నుంచే మొదలైందని చరిత్ర చెబుతోంది. క్రీ.శ 46వ సంవత్సరంలో సీజర్ లిఖిత పూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించాడు. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన..అనగా సోలార్ అని అర్థం. రెండోది చంద్రమాన క్యాలెండర్... అనగా దీనిని లూనార్ పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారుచేయించిన మొదటి కాలమాన పట్టిక సోలార్ క్యాలెండర్. ఈ క్యాలెండర్ ఆధారంగానే జనవరి 1న కొత్త సంవత్సరం ప్రారంభ దినంగా నేటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్–13వ గ్రెగరీ అనే మత బోధకుడు దానిని తిరగరాయించాడు. గ్రెగరీ ఆదేశాల మేరకు ఆలోసియస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్ రూపొందించాడు. సీజర్ క్యాలెండర్‌కు ఆయన సవరణలు చేసి దానిలో 365రోజులు, 12నెలలు, 52వారాలను చేర్చి... అదనంగా 1రోజు 'లీఫ్ ఇయర్'గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశాడు.గ్రెగరీ గౌరవార్థం ఆ క్యాలెండర్‌ను 'గ్రెగోరియన్' క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారంగానే యావత్ ప్రపంచం జనవరి 1న కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకుంటుంది.



సానుకూల దృక్పథం..

చిన్నపాటి సమస్యలతో కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు పాజిటివ్‌గా ఆలోచించాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్న సంగతి మరవకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు విజయం కోసం అన్వేషించాలి. ఆత్మీయులు, స్నేహితులతో చర్చించాలి. సానుకూల దృక్పథంతో ప్రత్నిస్తే విజయం తథ్యం.



నేటి నుంచే లక్ష్యానికి బీజం పడాలి

కాలాన్ని సరిగ్గా వినియోగిస్తే కాసుల వర్షం కురిపిస్తుందంటారు ఆర్థిక నిపుణులు. కాలం కంటే కాస్త ముందు కెళ్లి ఆలోచించే వాళ్లు కాలానుగుణంగా వచ్చే మార్పులను జీర్ణించుకునేలా విజేతలవుతారు. నిర్ణీత గడువు ఉంటే నిర్దిష్ట సమయం లోపు గమ్యాన్ని చేరుకోవచ్చు. ఆదరబాదరగా, ఉన్న పళంగా, మెడ మీద కత్తి పెట్టినట్టు ఏ పని చేసినా దానిలో పరిపూర్ణత లోపిస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోనంత కాలం డబ్బు, వనరులు, తెలివితేటలు, నైపుణ్యాలను వినియోగించుకోలేం.



పొదుపును అలవర్చుకోవడం

అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమైనప్పుడు వేరే వారివద్ద అప్పు చేసే పరిస్థితిని దరిచేరనీవొద్దు. వచ్చిన జీతంలో ఇంటి ఖర్చులు పోను కొంత పొదుపు చేస్తే జీవితం బంగారుమయం కావడం ఖాయం. కాబట్టి పొదుపు దిశగా అడుగులు వేయడం అలవర్చుకోవాలి.



ఖాందేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఖాందేవుని ఆలయంలో మహాపూజలు

- నేడు తొడసం వంశీయుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ప్రత్యేక పూజలు
- మంగళ వారం ఉదయం నువ్వుల నూనె తాగనున్న ఆడపడుచు
- అంగరంగ వైభవంగా ప్రారంభంకానున్న జాతర



ఖాందేవుడి ఆలయం

నార్నూర్ :

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో తొడసం వంశీయుల ఆరాధ్య దైవమైన ఖాందేవ్ జాతర సోమవారం అర్ధరాత్రి మహాపూజలతో ప్రారంభం కానున్నదని ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం నానాజీ, తొడసం నాగోరావ్ పూజరి, తొడసం ఖమ్ము పటేల్, సోనేరావ్ తెలిపారు. ప్రతి ఏడాది పుష్యమాసంలో పౌర్ణిమ సందర్భంగా ఆరుగోత్రాలకు చెందిన తొడసం వంశస్తులు మాన్కాపూర్ గ్రామంలోని మర్రిచెట్టు మాసామల్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అనంతరం కుటుంబ సమేతంగా వాయిద్యాల మధ్య కాలినడకన మండల కేంద్రంలో కొలువుదీరిన ఖాందేవ్ ఆలయానికి చేరుకుంటామన్నారు. ఆలయంలో దేవుళ్లకు పవిత్రమైన గంగాజలంతో అభిషేకం చేసి సంస్కృతీ, సంప్రదాయబద్ధంగా అర్ధరాత్రి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా మహాపూజలు చేసి జాతరను ప్రారంభిస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోరుతూ మంగళవారం ఉదయం 9గంటలకు ఈ వంశం ఆడపడుచు సేకరించిన నాటు నువ్వుల నూనెను తాగనుందన్నారు. ఇది దాదాపు 4 కిలోల లోపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన తొడసం వంశీస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారని పేర్కొన్నారు. అనంతరం జాతర ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డ నువ్వులనూనె తాగడం ఆనవాయితీ..

జాతర సందర్భంగా తొడసం వంశస్తుల ఆడపడుచు నువ్వుల నూనె తాగడం వంశపారంపర్యంగా వస్తున్న ఆచారం. ఇంటివద్ద నాటుగా తయారు చేసిన నువ్వుల నూనెను ఈ వంశస్తుల వద్ద సేకరించి ఖాందేవ్‌కు నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రతి మూడేళ్లుగా పటేల్, కటోడ వంశానికి చెందిన ఆడపడుచుకూ తాగిస్తారు. తొడసం వంశీయులు తయారు చేసిన నువ్వుల నూనెను సేవించడం ఆనవాయితీగా వస్తోందని కుల పెద్దలు తెలిపారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని ఈ వంశస్తుల నమ్మకం.

రేపుఎమ్మెల్యేల రాక..

ఖాందేవ్ జాతర సందర్భంగా తొడసం వంశస్తులకు చెందిన ఆడపడుచు సుమారు 3–4 కిలోల నువ్వుల నూనెను మంగళవారం తాగునున్న తరుణంలో ఈ ప్రత్యేకతను తిలకించేందుకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్య అతిథిగా హాజరువుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఆలయంలోప్రతిష్ఠించిన పులి విగ్రహం



వెల్‌కమ్ టూ 2018

HAPPY NEW YEAR

2017 సంవత్సరం నిన్నటితో ముగిసింది. నేటి నుంచి 2018 సంవత్సరంలోకి అడుగుపెట్టాం. నూతన సంవత్సరాన్ని జీవితానికి అనుకూలంగా తీర్చిదిద్దికునేందుకు నడుం బిగిద్దాం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యాలను చేరుకునేలా ముందుకు సాగుదాం. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం, కార్యసిద్ధి కోసం అహర్నిశలు పాటుపడడం, ఓటమి ఎదురైనా నిరాశ, నిస్పృహలకు గురి కాకుండా మరింత పట్టుదలతో ముందుకుసాగడమే విజయానికి నాంది అవుతుంది. కొత్త సంవత్సరంలో పాత అలవాట్లను విడనాలి. అందుకు తగినట్లు కార్యాచరణ రూపొందించుకోవాలి.

-కడెం



డైరీ రాయడం

డైరీ రాయాలని చాలా మంది కొత్త సంవత్సరంలో కొనుగోలు చేస్తారు. నెల రోజుల పాటు బాగానే రాస్తారు. రెండో నెల నుంచి ఏడాది ముగింపు వరకు డైరీ లోని పేజీలు ఖాళీగానే ఉంటాయి. డైరీ రాయడం మంచి అలవాటు. ఏ రోజు విషయాలను ఆరోజు డైరీలో రాసుకోవడంతో మన జ్ఞాపకాలను అక్షరరూపంలో నిక్షిప్తం చేసుకోవచ్చు.



మొబైల్ ముఖ్యమే కానీ..

సెల్‌ఫోన్ మన జీవితంలో తప్పనిసరిగా మారింది. కానీ, అదే మనకున్న సమయాన్ని వృథా చేస్తుందన్న విషయాన్ని గమనించాలి. గతంలో మాములు సెల్‌ఫోన్లతో స్నేహితులతో మాట్లాడడం మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్లు దర్శనమిస్తున్నాయి. ఫేస్‌బుక్, వాట్సఫ్, గేమ్స్, ఇతర యాప్స్ ఉన్న సమయాన్ని కాస్తా హరించివేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితిలో సాంకేతికత వాడుకోవడం ముఖ్యమే. అయినా అది మనకు ఎంత వరకు అవసరమో గుర్తించాలి. ఆ మేరకే సెల్‌ఫోన్ ఉపయోగించాలి.



దురలవాట్లు వదిలేద్దాం

గడిచిన సంవత్సరంలో అలవాట్లు అత్యవసరంగా మారి మన జీవితాన్ని శాసించే స్థాయికి తెచ్చిన చెడు అలవాట్లకు గుడ్‌బై చెప్పేందుకు జనవరి ఫస్ట్‌ను వేదికగా ఉపయోగించుకోవాలి. మనసుకు, శరీరానికి హాని కలిగించే మద్యం, మత్తు పానీయాలు, సిగరెట్, గుట్కా తదితర దురలవాట్ల నుంచి దూరంగా ఉండేందుకు ఈ రోజు నుంచే నిర్ణయం తీసుకుందాం. వాటిని ముట్టబోమని ప్రతినబూనుదాం.



సానుకూల దృక్పథం..

చిన్నపాటి సమస్యలతో కుంగిపోవడం మంచి లక్షణం కాదు. సమస్య వచ్చినప్పుడు పాజిటివ్‌గా ఆలోచించాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్న సంగతి మరవకూడదు. కష్టాలు ఎదురైనప్పుడు విజయం కోసం అన్వేషించాలి. ఆత్మీయులు, స్నేహితులతో చర్చించాలి. సానుకూల దృక్పథంతో ప్రత్నిస్తే విజయం తథ్యం.



నేటి నుంచే లక్ష్యానికి బీజం పడాలి

కాలాన్ని సరిగ్గా వినియోగిస్తే కాసుల వర్షం కురిపిస్తుందంటారు ఆర్థిక నిపుణులు. కాలం కంటే కాస్త ముందు కెళ్లి ఆలోచించే వాళు కాలానుగుణంగా వచ్చే మార్పులను జీర్ణించుకునేలా విజేతలవుతారు. నిర్ణీత గడువు ఉంటే నిర్దిష్ట సమయం లోపు గమ్యాన్ని చేరుకోవచ్చు. ఆదరబాదరగా, ఉన్న పళంగా, మెడ మీద కత్తి పెట్టినట్టు ఏ పని చేసినా దానిలో పరిపూర్ణత లోపిస్తుంది. కాలాన్ని సద్వినియోగం చేసుకోనంత కాలం డబ్బు, వనరులు, తెలివితేటలు, నైపుణ్యాలను వినియోగించుకోలేం.



సమయ పాలన పాటించడం

మనలో బోలెడంత నైపుణ్యం ఉండొచ్చు. వ్యాపారంలో చేయి తిరిగి ఉండొచ్చు. అయితే సమయ పాలన లేకపోతే ఎంచుకున్న పనిలో రాణించడం కష్టం. సమయం మనకు ఎంత ముఖ్యమో మిగతా వారికీ అంతేనన్న సంగతి మరిచిపోకూడదు. పనులు వాయిదా వేసుకునే విధానానికి స్వస్తి పలికి ఏరోజు పని ఆరోజు చేయడం అలవర్చుకోవాలి.





వేకువజామున లేద్దాం..

మత్తు వదలరా... నిద్దుర మత్తు వదలరా... అనే గీతాన్ని గుర్తుకు తెచ్చుకొని వేకువజామునే నిద్రలేచే కొత్త అలవాటు చేసుకుంటే మంచింది దీంతో ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడం, మానసిక వ్యాధులను దూరం చేసుకోవచ్చు. మొదట్లో కొంత ఇబ్బందిగా అనిపించినా అలవాటయ్యాక అది మనకెంతో మేలు చేస్తుంది.



పొదుపును అలవర్చుకోవడం

అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరమైనప్పుడు వేరే వారివద్ద అప్పు చేసే పరిస్థితిని దరిచేరనీవొద్దు. వచ్చిన జీతంలో ఇంటి ఖర్చులు పోను కొంత పొదుపు చేస్తే జీవితం బంగారుమయం కావడం ఖాయం. కాబట్టి పొదుపు దిశగా అడుగులు వేయడం అలవర్చుకోవాలి.

- నేటి నుంచి కొత్త జీవితం ఆరంభిద్దాం
- నూతన ఆలోచనలకు శ్రీకారం చుడదాం

క్యాలెండర్‌కు పెరిగిన ప్రాధాన్యం..

క్యాలెండర్ మనిషి బుద్ధితో పుట్టింది. దానితోనే పెరిగింది. బుద్ధి చేసే ప్రయోగాలన్నింటికీ ముడి సరుకుగా మారింది. చివరికు ఆ బుద్ధి జీవినే నడిపిస్తుంది. తేదీ, తిథి, వారం, నక్షత్రం ఏదీ కావాలన్నా మన చూపు క్యాలెండర్ వైపు మళ్లడం సహజంగా మారింది.

క్యాలెండర్ ఆవిర్భావం ఇలా..

ప్రతి ఉత్సవానికో చరిత్ర ఉటుంది. అలానే కొత్త ఏడాదికి ఉన్న చరిత్రను ఓసారి చూద్దాం. కొత్త సంవత్సర వేడుకలకు నాలుగు వేల ఏళ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. జనవరి ఒకటిన కొత్త ఏడాది ప్రారంభంగా భావిస్తూ జూలియస్ సీజర్ కాలం నుంచే మొదలైందని చరిత్ర చెబుతోంది. క్రీ.శ 46వ సంవత్సరంలో సీజర్ లిఖిత పూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించాడు. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన..అనగా సోలార్ అని అర్థం. రెండోది చంద్రమాన క్యాలెండర్... అనగా దీనిని లూనార్ పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారుచేయించిన మొదటి కాలమాన పట్టిక సోలార్ క్యాలెండర్. ఈ క్యాలెండర్ ఆధారంగానే జనవరి 1న కొత్త సంవత్సరం ప్రారంభ దినంగా నేటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్-13వ గ్రెగరీ అనే మత బోధకుడు దానిని తిరగరాయించాడు. గ్రెగరీ ఆదేశాల మేరకు ఆలోసియస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్ రూపొందించాడు. సీజర్ క్యాలెండర్‌కు ఆయన సవరణలు చేసి దానిలో 365రోజులు, 12నెలలు, 52వారాలను చేర్చి... అదనంగా 1రోజు 'లీఫ్ ఇయర్'గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశాడు.గ్రెగరీ గౌరవార్థం ఆ క్యాలెండర్‌ను 'గ్రెగోరియన్' క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారంగానే యావత్ ప్రపంచం జనవరి 1న కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకుంటుంది.



ఖాందేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఖాందేవుని ఆలయంలో మహాపూజలు

- నేడు తొడసం వంశీయుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ప్రత్యేక పూజలు
- మంగళవారం ఉదయం నువ్వుల నూనె తాగనున్న ఆడపడుచు
- అంగరంగ వైభవంగా ప్రారంభంకానున్న జాతర



ఖాందేవుడి ఆలయం

నార్నూర్ :

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలో తొడసం వంశీయుల ఆరాధ్య దైవమైన ఖాందేవ్ జాతర సోమవారం అర్ధరాత్రి మహాపూజలతో ప్రారంభం కానున్నదని ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం నానాజీ, తొడసం నాగోరావ్ పూజరి, తొడసం ఖమ్ము పటేల్, సోనేరావ్ తెలిపారు. ప్రతి ఏడాది పుష్యమాసంలో పౌర్ణిమ సందర్భంగా ఆరుగోత్రాలకు చెందిన తొడసం వంశస్తులు మాన్కాపూర్ గ్రామంలోని మర్రిచెట్టు మాసామల్ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, అనంతరం కుటుంబ సమేతంగా వాయిద్యాల మధ్య కాలినడకన మండల కేంద్రంలో కొలువుదీరిన ఖాందేవ్ ఆలయానికి చేరుకుంటామన్నారు. ఆలయంలో దేవుళ్లకు పవిత్రమైన గంగాజలంతో అభిషేకం చేసి సంస్కృతీ, సంప్రదాయబద్ధంగా అర్ధరాత్రి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా మహాపూజలు చేసి జాతరను ప్రారంభిస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోరుతూ మంగళవారం ఉదయం 9గంటలకు ఈ వంశం ఆడపడుచు సేకరించిన నాటు నువ్వుల నూనెను తాగనుందన్నారు. ఇది దాదాపు 4 కిలోల లోపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన తొడసం వంశీస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారని పేర్కొన్నారు. అనంతరం జాతర ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఆడబిడ్డ నువ్వులనూనె తాగడం ఆనవాయితీ..

జాతర సందర్భంగా తొడసం వంశస్తుల ఆడపడుచు నువ్వుల నూనె తాగడం వంశపారంపర్యంగా వస్తున్న ఆచారం. ఇంటివద్ద నాటుగా తయారు చేసిన నువ్వుల నూనెను ఈ వంశస్తుల వద్ద సేకరించి ఖాందేవ్‌కు నైవేద్యంగా సమర్పిస్తారు. ప్రతి మూడేళ్లుగా పటేల్, కటోడ వంశానికి చెందిన ఆడపడుచుకూ తాగిస్తారు. తొడసం వంశీయులు తయారు చేసిన నువ్వుల నూనెను సేవించడం ఆనవాయితీగా వస్తోందని కుల పెద్దలు తెలిపారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని ఈ వంశస్తుల నమ్మకం.

రేపుఎమ్మెల్యేల రాక..

ఖాందేవ్ జాతర సందర్భంగా తొడసం వంశస్తులకు చెందిన ఆడపడుచు సుమారు 3-4 కిలోల నువ్వుల నూనెను మంగళవారం తాగునున్న తరుణంలో ఈ ప్రత్యేకతను తిలకించేందుకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ముఖ్య అతిథిగా హాజరువుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ఆలయంలోప్రతిష్ఠించిన పులి విగ్రహం

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel 2) Sight 3) Saw
4) Walk 5) Calm 6) Alms
7) Fight 8) Malign 9) Eight
10) Neighbour 11) High 12) Knees
13) Show 14) Hour 15) Frown
16) Answer 17) Dawn 18) Eighty
19) Soften 20) Night 21) Balm
22) Often 23) Foreign 24) Arms
25) Neighbour 26) Tomb 27) Dawn
28) Knife 29) Hour
30) Column
31) Wrote 32) Match 33) Hour
34) Poignant 35) Reign 36) Tomb
37) Laughter 38) Morning 39) Eight
40) Grow 41) Morning
42) Growth 43) Down
44) Neighbour 45) Warm 46) Saw
47) Custard 48) High 49) Chalk
50) Ought 51) Surprise
52) Overwhelm 53) Tomorrow
54) Yesterday 55) Sown

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family 2. Reign
3. One
4. Alas 5. Natural
6. Greeting 7. Clearly
8. Arrive 9. Knit
10. Snow 11. Sharp
12. Perpetrate 13. Avidly
14. Relentless 15. Important
16. Pleasure 17. Freeze
18. Mould 19. Disconcerted
20. tournament 21. Friend
22. Eighteen 23. Synonym
24. Absolute 25. Agitate
26. Quick 27. Insolently
28. Knight 29. Tiger
30. Fuming 31. Measly
32. Googly 33. Moral
34. Ridiculous 35. Delightfully
36. mother 37. Friendly
38. Dictation
39. Corporation
40. Together 41. Moral
42. Praying 43. Arrive
44. Prepare 45. Widow
46. Forgo 47. Scrutiny
48. Stumping 49. Eye ball
50. Spurious 51. Staunch
52. Liberty 53. Friendliest

key

Silent consonants

1. Knee- k 2. Sight- gh
3. Saw- w 4. Walk- l
5. Calm- l 6. Alms- l
7. Fight- gh 8. Malign- g
9. Eight- gh 10. Neighbor- gh, r
11. High- gh 12. Knees- k
13. Show- w 14. Hour- h
15. Frown- w 16. Answer- w
17. Dawn- w 18. Eighty- gh
19. Soften- t 20. Hight- gh
21. Balm- l 22. Often- t
23. Foreigh- g 24. Arms- r
25. Neighbor- gh, r 26. Tomb- b
27. Dawn- w 28. Knife- k
29. Hour- h 30. Column- n
31.Wrote- w, e 32. Match- t
33. Hour- h 34. Poignant- n
35. Reign- g 36. Tomb- b
37. Laughter- gh, r 38. Morning- r
40. Eight- gh 41. Grow- w
42. Growth- w 43. Down- w
44. Neighbour- gh, r 45. Warm- r
46. Saw- w 47. Custard- r
48. High- gh 49. Chalk- l
50. Ought- gh 51. Surpise- r, e
52. Overwhelm- h 53. Tomorrow- w
54. Yesterday- y, r 55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3 2. reign-3
3. One-1 4. Alas-2
5. Natural-3 6. Greeting-2
7. Clearly-2 8. Arrive-2
9. Knit-1 10. Snow-1
11. Sharp-1 12. Perpetrate-4
13. Avidly-3 14. Relentless-3
15. Important-3 16. Pleasure-2
17. Freeze-1 18. Mould-1
19. Disconcerted-4
20. tournament-3
21. Friend-1 22. Eighteen-2
23. Synonym-3 24. Absolute-3
25. Agitate-3 26. Quick-1
27. Insolently-4 28. Knight-1
29. Tiger-2 30. Fuming-2
31. Measly-2 32. Googly-2
33. Moral
34. Ridiculous-4
35. Delightfully-4 36. mother-2
37. Friendly-2 38. Dictation-3
39. Corporation-4 40. Together-3
41. Moral-2 42. Praying-2
43. Arrive-2 44. Prepare-2
45. Widow-2 46. Forgo-2
47. Scrutiny-3 48. Stumping-2
49. Eye ball-2 50. Spurious-3
51. Staunch-1 52. Liberty-3
53. Friendliest-3

ఆదిలాబాద్
ntnews.com ntadilabad.com

మీసేవ నిర్వాహకుడికి అవార్డు

- బోరజ్ మీ సేవ నిర్వాహకుడు గజానన్‌కు అందజేసిన రాష్ట్ర కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు



అవార్డు అందుకుంటున్న నివాల్కర్ గజానన్

జైనథ్ :

మండలంలోని బోరజ్ మీసేవ నిర్వాహకుడు నివాల్కర్ గజానన్ రాష్ట్రస్థాయి డీజీతాన్ అవార్డుకు ఎంపికై రూ.10వేల నగదును అందుకున్నారు. హైదరాబాద్‌లోని జేఎన్‌టీ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికై రాష్ట్ర ఐటీశాఖ నుంచి ప్రతిష్ఠాత్మక ఈ అవార్డును రాష్ట్ర మీసేవ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఐటీ కార్యదర్శి జేఎస్ రంజన్, తెలంగాణ స్టేట్ ఐటీ చైర్మన్ వి.ప్రకాశ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం టీ వ్యాలెట్‌ను గ్రామీణ ప్రాంతంలో అవగాహన పరుస్తు అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేసినందుకు ఈ నగదు అవార్డును అందుకున్నట్లు మీసేవ నిర్వాహకుడు నివాల్కర్ తెలిపారు.

రేపు మెగా రక్తదాన శిబిరం

ఆదిలాబాద్ టౌన్ : బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 11గంటలకు పట్టణంలోని మసూద్ చౌక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీస్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సొసైటీ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సుమారు రెండు వందల మంది రక్తదానం చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సొసైటీ ఏర్పడిన నాటి నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. అధికంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. చలి వేంద్రాలు, స్వచ్ఛ్ భారత్ లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పేద పిల్లలకు దుస్తుల పంపిణీ చేశామని పేర్కొన్నారు. మెగా రక్తదానంతో పాటు పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి మంత్రి జోగురామన్న, కలెక్టర్ దివ్య దేవరాజన్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష, పుర ప్రముఖులు హాజరవుతారని పేర్కొన్నారు. తమ సోసైటీ చేపడుతున్న మెగా రక్తదాన శిబిరంలో వివిధ యువజన సంఘాలకు చెందిన నాయకులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

జైనథ్ నుంచి లక్ష్మీపూర్‌కు విద్యుత్తు సరఫరా

జైనథ్ : జైనథ్ మండలం ఐబీ ఎక్స్‌రోడ్ నుంచి లక్ష్మీపూర్‌కు విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసినట్లు ఏఈ జనార్దన్‌రెడ్డి తెలిపారు. గతంలో లక్ష్మీపూర్‌కు ఆదిలాబాద్ వయా సాత్నాల విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి సరఫరా కావడంతో వర్షకాలంతో పాటు వేసవిలో సైతం తీవ్ర విద్యుత్తు అంతరాయం ఏర్పడేది. రాత్రి వేళల్లో విద్యుత్ పోతే రామాయి, పార్డీ పొలాల మీదుగా ఉన్న లైను తెలుసుకొని పునరుద్ధరించేందుకు రోజుల సమయం పట్టేది. కానీ జైనథ్ నుంచి కేవలం రోడ్డు మార్గంలో విద్యుత్ స్తంభాలు అమర్చి విద్యుత్తును సరఫరా చేయడంతో కేవలం అరగంట లోపే సమస్యను పరిష్కరించవచ్చని అధికారులు తెలిపారు. లక్ష్మీపూర్‌కు మాంగూర్ల ఫీడర్ నుంచి విద్యుత్తును తొలగించి బెల్లూరి ఫీడర్‌కు కనెక్షన్ ఇచ్చారు. తమ గ్రామానికి దూరభారాన్ని తగ్గించి మండల కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరాకు కృషి చేసిన ట్రాన్స్‌కో ఎస్‌ఈ చౌహాన్, ఏడీ ప్రశాంత్‌రెడ్డి, డీఈ వెంకట్ రమణతో పాటు క్షేత్ర స్థాయి సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

డయల్ యువర్ డీఎంకు స్పందన

తెలంగాణచౌక్ : డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ వీవీ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి 9 వరకు ప్రయాణికుల నుంచి కాల్స్‌ను స్వీకరించారు. ఆదిలాబాద్ డిపో పరిధిలో బేల నుంచి రాజేందర్ అనే ప్రయాణికుడు బేల-ఆదిలాబాద్ రూట్‌లో సమయానికి బస్సులు రావడం లేదని ఫిర్యాదు చేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ బస్సులు సమయ సారణి పాటించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రమణి ఆదిలాబాద్- మియాపూర్(హైదరాబాద్) సర్వీసును కొంపల్లి మీదుగా వేయాలని సూచించారు. బజార్‌హత్నూర్ నుంచి చంద్రశేఖర్ బూతాయి వరకు మినీ బస్సు సర్వీసును వేయాలని డీఎంను కోరారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి సంస్థను బలోపేతం చేయాలన్నారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా తన సెల్ నంబర్ 9959226002, ఆర్ఎం సెల్ నంబర్ 9959225996కు ఫోన్ చేసి దృష్టికి తీసుకురావాలని సూచించారు. వచ్చిన వినతులను రీజినల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

జైనథ్ : రైతులు గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తల్లెల చంద్రయ్య అన్నారు. మండలంలోని బాలాపూర్, ఆకూర్ల గ్రామాల్లో పశువులకు ఆదివారం గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీకాలు జనవరి 13వరకు ఆయా గ్రామాల్లో పశువైద్య అధికారులు వేస్తారన్నారు. మండలంలో ఉన్న మొత్తం 22వేల పశువులకు టీకాలు వేయాలని అధికారులకు సూచించారు. గాలికుంటు వ్యాధి సోకడంతో పశువులకు జ్వరం వచ్చి మేత సరిగా మేయవన్నారు. దీంతో డెక్కల్లో నొప్పి, చీము, రక్తం కారుతుందన్నారు. ఈ టీకాలు వేస్తే పశువులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు ఈ టీకాలు వేసే కార్యక్రమం చేపడుతోందన్నారు. బాలాపూర్‌లో 250, ఆకూర్లలో 150 మొత్తం 400పశువులకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కస్తాల అన్నారావు, సర్పంచి భగవాన్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



టీకా వేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తల్లెల చంద్రయ్య

అంకిత భావంతో పనిచేస్తేనే ఉద్యోగికి గుర్తింపు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : విధి నిర్వహణలో ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తేనే మంచి గుర్తింపు వస్తుందని ఎస్పీ విష్ణువారియర్ అన్నారు. స్థానిక పోలీసు కార్యాలయంలో ఏఆర్‌ఎస్సైగా పని చేసిన డి.ఖాసీం ఉద్యోగ విరమణ పొందారు. కాగా.. ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అసోసియేషన్ బృందం సమక్షంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 40సంవత్సరాలు పోలీసు శాఖలోని సాయుధ విభాగంలో పని చేసి బెల్లంపల్లి, ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహించి ప్రజలకు సేవలందించారని కొనియాడారు. తన సర్వీస్ క్రమంలో ఉన్నతాధికారులు తనపై అపారమైన విశ్వాసం ఉంచేవారని తెలిపారు. కీలకమైన విధుల్లో నియమించే వారని పేర్కొన్నారు. సర్వీసులో ఐదు ప్రశంసా పత్రాలు, 48క్యాష్ రివార్డులు, 18గుడ్ సర్వీస్ కితాబులు ఉన్నతాధికారులు అందజేశారన్నారు. 1977సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి అంచెలంచెలుగా ఎదిగి మూడు పదోన్నతులు పొంది ఆర్ఎస్ఐ పదవీ విరమణ పొందడం గర్వకారణం అన్నారు. ప్రజలకు సేవ చేయడానికి పోలీసు శాఖలో ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందన్నారు. క్రమ శిక్షణతో సర్వీసును పూర్తి చేసినందుకు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్ఎస్సై శేష జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సాదు మోహన్‌రెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు పెంచాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎస్‌కె తాజోద్దిన్, ప్రతినిధులు శివాజీచౌహాన్, సీఆర్ గంగారాం, గిన్నెల సత్యనారాయణ, కె.అడెల్లు, చిందం దేవిదాస్, బొమ్మకంటి సంతోష్, ఆర్ఐ బి.జేమ్స్, సీసీఎం పోతరాజు, పట్టణ ఎస్సై సురేశ్ తదితరులు ఉన్నారు.



ఖాసీంను సన్మానిస్తున్న ఎస్పీ విష్ణు వారియర్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మి శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి

లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్

వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సస్పెన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

శాంతి భద్రతలకు సహకరించాలి



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ

బజార్‌హత్నూర్ : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రజలు శాంతి భద్రతలకు సహకరించాలని ఆదిలాబాద్ డీఎస్పీ నర్సింహారెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో బోథ్ సీఐ జయరాం, పోలీసు సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని గ్రామాలు ఆవాస గ్రామాల్లో క్రైం శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో గిరిజన గ్రామాల్లో పర్యటించి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల మేరకు మాత్రమే వైన్స్‌లు తెరిచి ఉంచాలని సూచించారు. లేదంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండలంలోని భూతాయి గ్రామ పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామాలైన ఉమర్ద, ఇంద్రనగర్, గిరిజాయి, బందునాయక్‌తండా తదితర గ్రామాల్లో పర్యటించారు. అక్కడి ఆదిమ ఆదివాసీ గిరిజనులతో మాట్లాడారు. కొన్ని రోజులుగా జిల్లాలో చోటు చేసుకుంటున్న సంఘటనలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు నమ్మవద్దని సూచించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే చర్యలకు దిగరాదన్నారు. సమస్యలు ఉంటే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ముబిన్, పోలీసు సిబ్బంది లింబాజీ, ప్రభుదాస్, గౌతం, నానక్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజ చేస్తున్న అయ్యప్ప భక్తులు

నేరడిగొండ : మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిదానం వద్ద ఆదివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వినోద్‌స్వామి నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి తేజాపూర్, వడూర్, బుగ్గారం గ్రామాల నుంచి అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు. పడిపూజ మెట్ల వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రవీణ్ గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమంలో మెట్లపూజ నిర్వహించారు. గణపతి, సుబ్రమణ్యస్వామి, అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్పస్వామికి అభిషేకం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గురుస్వాములు మహేందర్‌రెడ్డి, లక్ష్మణ్, రవీందర్‌రెడ్డి, సురేశ్, శంకర్, పీరు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

నేడు సొనాలలో అయ్యప్ప మహా పడిపూజ

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోని సొనాల గ్రామంలో సోమవారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఉంటుందని అయ్యప్ప సేవా సమితి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నగర సంకీర్తన అనంతరం మహా పడిపూజ ఉంటుందని వివరించారు. మాలధారులకు భిక్ష కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

మండలవాసికి సోషల్ పీజీటీలో ర్యాంకు


సంతోష్ యాదవ్

భీంపూర్ : భీంపూర్ మండలం కరంజి(టి) గ్రామానికి చెందిన మాద సంతోష్‌యాదవ్ గురుకుల విద్యాలయాల పరీక్షలో నెగ్గి సోషల్ పీజీటీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ మేరకు శనివారం రాత్రి 1-1 సెలక్షన్ జాబితాను అధికారులు వెల్లడించారు. ఆదిలాబాద్ జ్యోతిబాపూలే సొసైటీ విద్యాలయంలో ఈయన నియామకం జరగనున్నది.

మధ్యతరగతి నేపథ్యం

దిగువ మధ్యతరగతి వ్యవసాయ ఉమ్మడి కుటుంబానికి చెందిన మాద కొబ్బన్న, ప్రేమలబాయి మూడో కుమారుడు సంతోష్ పెళ్లయిన తరువాత కూడా పట్టువదలకుండా చదివి పదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించగలిగాడు. స్వగ్రామం కరంజి(టి) ప్రభుత్వ ప్రాథమిక, తరువాత తలమడుగులో ఆదిలాబాద్ ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నత విద్య చదివాడు.

యూనిఫాం సర్వీసులకు నూతన సంవత్సర కానుక

- ముఖ్యమంత్రి సర్వోన్నత పతకానికి పలువురు ఎంపిక
- రూ.5000 నగదుతో పాటు పతకాలు అందజేత
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



గంజేవార్ పోశెట్టి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం యూనిఫాం సర్వీసులకు నూతన సంవత్సర కానుకను అందజేయనుంది. పోలీసు, ఫైర్, ఫారెస్టు శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను మహోన్నత సేవా పతకం కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పోలీసు వ్యవస్థలో మార్పులు తెచ్చింది. ఇందులో భాగంగానే ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి ప్రజలకు, పోలీసుల మధ్య స్నేహభావం పెంపొందించింది. పోలీసులు ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు, అగ్ని ప్రమాదాలను అరికట్టడంలో చాకచక్యంగా వ్యవహరిస్తూ ఆశాఖ ఉద్యోగులు, అటవీ సంరక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్న అటవీశాఖ ఉద్యోగులను గుర్తించి ముఖ్యమంత్రి సర్వోన్నత పతకంతో సత్కరించి రూ.5000 నగదును అందజేయనుంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆ ప్రభుత్వాలు పోలీసుల సేవలు వినియోగించుకున్నారే తప్ప వారిని గుర్తించలేక పోయారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ వారి సేవలకు గుర్తింపుగా నగదు బహుమతులతో పాటు పతాకాలను అందజేయనున్నారు.

ఎంపికైన వారు వీరే..

విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తున్న ఉద్యోగులు సర్వోన్నత పతకానికి ఎంపికయ్యారు. ఇందులో మహోన్నత సేవ పతకానికి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏఆర్ ఎస్సైగా పని చేస్తున్న బి.శ్రీధర్ ఎంపిక కాగా.. ఏఆర్ కానిస్టేబుల్ సయ్యద్ మాజీద్ అలీ, ఏసీబీ డీఎస్పీ కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న గంజేవార్ పోశెట్టి, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పని చేస్తున్న కె.నర్సయ్య, అలాగే ఫారెస్టు కార్యాలయంలో ఆదిలాబాద్ డీఎఫ్‌వోగా పని చేస్తున్న ఎస్.సాధన ఎంపికయ్యారు. అగ్ని మాపక శాఖలోని ఉట్నూర్‌లో లీడింగ్ ఫైర్ మన్‌గా పని చేస్తున్న బత్తవార్‌సింగ్, ఇచ్చోడ ఫైర్‌స్టేషన్‌లో లీడింగ్ ఫైర్‌మెన్లుగా పని చేస్తున్న బి.ప్రభాకర్, అల్లుల సత్యనారాయణ ఈ పతకానికి ఎంపికయ్యారు.

కూరగాయల ధరలు కిలోకు ఆదివారం నాటి ధరలు)

టమాట	రూ.10
పచ్చిమిర్చి	రూ.40
వంకాయ	రూ.20
బీరకాయలు	రూ.35
బెండకాయ	రూ.40
దొండకాయ	రూ.30
కాకరకాయ	రూ.40
చిక్కుడుకాయ	రూ.40
గోరుచిక్కుడు	రూ.40
సొరకాయ	రూ.25
షిమ్లా మిర్చి	రూ.60
పత్తాగోబి (క్యాబేజీ)	రూ.30
పూగోబి	రూ.40
అల్చింతకాయ	రూ.40
క్యారెట్	రూ.60
దోసకాయ	రూ.40
వెల్లుల్లి	రూ.60
ఉల్లిగడ్డలు	రూ.40
ఆలు	రూ.20
అల్లం	రూ.40
ఆకుకూరలు	రూ.5కి ఒక కట్ట
కొత్తిమీర	రూ.5కి కట్ట

చికెన్ ధరలు.. కిలో

బాయిలర్	200
పౌల్ట్రీ	150

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు

సర్వీస్‌నెం.	సమయం	బస్సుపేరు
7901	4.30 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7903	7.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7935	8.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7907	9.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7909	10.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7911	11.00 (ఏఎం)	సూపర్‌లగ్జరీ
7939	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7913	01.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7915	02.30 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7917	05.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7919	09.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7921	11.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7925	11.30 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7923	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరీ
7929	12.30 (ఎఎం)	సూపర్‌లగ్జరీ
ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల వివరాలు		
7929	07.30(ఎఎం)	సూపర్‌లగ్జరీ
7937	10.15(ఎఎం)	సూపర్‌లగ్జరీ
రాజధానికి వెళ్లే ఏసీ బస్సులు ఆదిలాబాద్-హైదరాబాద్		
7943	05.30(ఎఎం)	
7960	03.00(పీఎం)	
7905	11.15(పీఎం)	
గరుడ ఏసీ బస్సు		
1142	05.00(ఏఎం)	
1138	01.30(పీఎం)	
1140	11.45(పీఎం)	
ఆదిలాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే బస్సుల వివరాలు..		
7947	02.00(పీఎం)	సూపర్‌లగ్జరీ
7975	03.30(పీఎం)	సూపర్‌లగ్జరీ
7951	07.00(పీఎం)	సూపర్‌లగ్జరీ
ఆదిలాబాద్ నుంచి వరంగల్ వెళ్లే బస్సు వివరాలు		
7963	12.30(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా ఉట్నూర్
7965	07.00(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా నిర్మల్

బంగారం ధరలు

గ్రాములలో	ధర
బంగారం 10 గ్రాములు	రూ.32000
వెండి 10 గ్రాములు	రూ.400

రైళ్ల వేళలు

రైలు పేరు	ఎక్కడి నుంచి ఎక్కడికి	బయల్దేరు సమయం
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	కొల్హాపూర్ టు ధన్‌బాద్	ఉ.2.05
పాట్నా ఎక్స్‌ప్రెస్	పాట్నా టు పూర	ఉ.2.10
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పర్లి	ఉ.4.00
నాందేడ్ స్పెషల్	ఆదిలాబాద్ టు నాందేడ్	ఉ.7.30
నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్	నాగ్‌పూర్ టు ముంబై	మ.1.05
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పూర	మ.3.15
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఆదిలాబాద్ టు తిరుపతి	రా.8.15
పాట్నా ఎక్స్‌ప్రెస్	పూర్ణ టు పాట్నా	రా.10.15
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	ధన్‌బాద్ టు కొల్హాపూర్	ఉ.10.00 (మంగళ)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	సంత్రగాంచి టు నాందేడ్	ఉ.2.30 (గురు)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	నాందేడ్ టు సంత్రగాంచి	ఉ.5.45 (సోమ)

రేడియోలో నేటి కార్యక్రమాలు

ఉదయం 7.15	అంబటాల్ల సంగతులు
సాయంత్రం 6.25	గిలపదం
రాత్రి 7.15	కిసాన్‌వాణి
రాత్రి 9.20	పుస్తకంతో
రాత్రి 9.35	మనపురాణం

సినిమాలు

నటరాజ్	హలో
నటరాజ్ డీలక్స్	టైగర్ జిందాహై
మహేశ్వరి	ఎంసిఏ
గణేశ్	టు కంట్రీస్

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు ఉత్సాహంగా ఉంటారు. మంచి ఆహారం, మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు. ఆరోగ్యం బాగుంటుంది. అయితే గర్వానికి, అహంకారానికి తావివ్వకండి. అత్యుత్సాహానికి పోయి చేసే పనుల వల్ల ఇబ్బందిపడే అవకాశముంటుంది. వదంతులను, చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

వృషభం : ఈ రోజు కొత్త పనులు ప్రారంభించడానికి, వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయడానికి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగ విషయంలో పదోన్నతికి సంబంధించిన ప్రయత్నం ఒక కొలిక్కి వస్తుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

మిథునం : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో, గృహ మరియు భూ సంబంధ లావాదేవీల్లో కొంత జాగ్రత్త అవసరం. తొందరపడి పెట్టే పెట్టుబడుల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. అలాగే మీ శత్రువుల విషయంలో కూడా కొంత జాగ్రత్త అవసరం. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు.

కర్కాటకం : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. చేతులు, చెవులు మరియు తలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడే అవకాశముంటుంది. చేపట్టిన ప్రయాణాలు మధ్యలో ఆపవలసి రావడం, ఏదైనా అడ్డంకి ఎదురవడం కానీ జరగవచ్చు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలు ఏర్పడవచ్చు.

సింహం : ఈ రోజు మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. ఆందోళనలు తగ్గుతాయి. మీ పిల్లలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. మీ జీవితభాగస్వామి కోసం లేదా కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు. పెట్టుబడులకు సామాన్య దినం. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.

కన్య : ఈ రోజు ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. గృహసంబంధ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు. మీ తల్లిగారి తరపు బంధువులను కలుసుకోవడం జరుగుతుంది. మీ గృహానికి సంబంధించి కొనుగోలు వ్యవహారాలు లేదా ఇతర లావాదేవీలు ఒక కొలిక్కి వస్తాయి.

తుల : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు.

వృశ్చికం : ఈ రోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటికి సంబంధించిన విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా కొంత సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి.

ధనుస్సు : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా బదిలీ కోసంఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

మకరం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయడానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

కుంభం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చెసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఈ రోజు కొంత బద్ధకంగా ఉంటుంది. ఏ పని అయినా వాయిదా వేయడం చేస్తారు. మీ సహోద్యోగుల కారణంగా కొంత అసూయకు, ఆవేశానికి లోనవుతారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి. గొప్పలకు వెళ్లి డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసుకోకండి. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

- కలెక్టర్ దివ్య, ఎస్పీ విష్ణు వారియర్



మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య, పక్కన ఎస్పీ వారియర్, జేసీ కృష్ణారెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతన సంవత్సర ఆగమన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. జిల్లాలోని ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సంఘటనల దృష్ట్యా ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొందని ప్రస్తుతం శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయన్నారు. ప్రతి గిరిజన ప్రాంతంలోని గ్రామాలను అధికార యంత్రాంగం సందర్శించి వారి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. ప్రభుత్వానికి నివేదించి సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా ప్రజలందరు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని రైతుల సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. మూడు శాఖలను సమన్వయం చేసేందుకు అగ్రికల్చర్, రెవెన్యూ, బ్యాంకర్లతో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రైతులు ఫిర్యాదు చేయడానికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా ఇంటి నుంచే ఫిర్యాదు చేసుకునేందుకు రైతు మిత్ర హెల్ప్‌లైన్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. జిల్లాలో పీహెచ్‌సీలు, రిమ్స్ ఏరియా దవాఖానల్లో పేద రోగులకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ దవాఖానల్లోనే జిల్లాలో ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలే భీంపూర్ పీహెచ్‌సీకి జాతీయస్థాయిలో కాయకల్ప విభాగంలో గుర్తింపు వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. దళితబస్తీ పథకం ద్వారా 653మంది లబ్ధిదారులకు 1762ఎకరాల భూమిని కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు. కల్యాణ లక్ష్మి పథకం అమలులో కూడా జిల్లానే మొదటి స్థానంలో కొనసాగుతోందన్నారు. వాటర్‌గ్రిడ్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని 2018 జూన్ నాటికి ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి..

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని జిల్లా ఎస్పీ విష్ణువారియర్ అన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది నేరాలు, ఆర్థిక నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. 2016లో 256ఆర్థిక నేరాలు చోటు చేసుకోగా.. 2017లో 157కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లాలో ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లు తిరుగుతున్నాయని వీటిని పట్టుకునేందుకు సీసీఎస్ టీం నిర్వీరామంగా కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే కొన్ని గ్యాంగ్‌లను పట్టుకొని నగదుతో పాటు ఆభరణాలను రికవరీ చేశామన్నారు. 2012 నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించేందుకు పోలీసుశాఖ కృషి చేస్తుందని తెలిపారు. 2016లో 265 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారం కాగా.. 2017లో 705 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. 2016లో నేరాలు 320 నమోదు కాగా.. 2017లో 250 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 2016లో 42నమోదు కాగా.. 2017లో కేవలం 29మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షీటీమ్‌లను ఏర్పాటు చేశారన్నారు. ఈ టీంలు కళాశాలలు, పాఠశాలలు, రద్దీగా ఉండే ప్రదేశాల్లో మఫ్టీలో ఉంటు ఆకతాయిలను అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇస్తున్నారన్నారు. దీని ద్వారా మహిళలపై దాడులు తగ్గుముఖం పట్టాయన్నారు. గుట్కా, మట్కా ఆటలపై జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా దాడులను నిర్వహిస్తూ రూ.లక్షల విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. మత్తు పదార్థాలైన గంజాయిని కూడా నియంత్రించేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా నేరాలు జరుగకుండా ఉంటాయన్నారు. 2018లో కమ్యూనిటీ పోలీసింగ్‌ను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పోలీసులు యువతతో మమేకమై క్రీడా పోటీలు, హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో పోలీసు శాఖలో భారీగా కొలువులను ప్రభుత్వం భర్తీ చేయనుందని, ఈ కొలువుల కోసం యువతను సిద్ధం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో లైబ్రరిలను సైతం యువత కోసం ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామాలలో సమస్యలను పోలీసులు గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు ఇన్ సర్వీసింగ్ శిక్షణను వారం రోజుల పాటు ఇస్తామని పేర్కొన్నారు. ఉట్నూర్ ఘటనలో బాధ్యులైన 53మందిపై కేసులు నమోదు చేశామని, ఇందులో 28 మందిపై నాన్‌బెయిలేబుల్ కేసులు పెట్టామన్నారు.

సమావేశంలో సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి, ఎఎస్పీ సాదుమోహన్‌రెడ్డి, డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, సీఐ వేపూరి సురేశ్ ఉన్నారు.

జంగుబాయి దర్శనానికి బయలుదేరిన ఆదివాసీలు



దర్శనానికి వెళ్తున్న ఆదివాసీలు



సేద తీరుతున్న ఆదివాసీలు

నార్నూర్ : కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలంలోని పరందోళి గ్రామ శివారులో ఆదివాసీల ఆరాధ్యదైవమైన జంగుబాయి దేవత కొలువుదీరి ఉన్నది. దేవత దర్శనానికి గుడిహత్నూర్ మండలం మాన్కాపూర్ గ్రామానికి చెందిన ఆదివాసీలు కుమ్ర బెతల్‌పేన్‌తో శనివారం కాలినడకన బయలుదేరారు. వారు ఆదివారం నార్నూర్ మండల కేంద్రానికి చేరుకున్నారు. మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుడిని దర్శించుకున్నారు.

సాయంత్రం వరకూ సేదతీరిన ఆదివాసీలు సహపంక్తి భోజనాలు చేసిన అనంతరం జంగుబాయి దర్శణానికి బయలుదేరారు. నాలుగు రోజుల పాటు కాలినడకన వెళ్లనున్నట్లు ఆదివాసీ పెద్దలు కటోడ కుమ్ర మాన్కు, కుమ్ర రాము, కుమ్ర రాగు, పండు తెలిపారు. దర్శనంలో భాగంగా ప్రతి ఏడాదీ పుష్యమాసంలో తమ దేవతలకు పవిత్రమైన గంగాజలంలో శుద్ధి చేస్తామని వారు తెలిపారు.

బీర్సా ముండా ఆశయాలను కొనసాగించాలి

ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ అధ్యక్షుడు సిడాం రాంకిషన్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : ఆదివాసీల ఆరాధ్య దైవం బీర్సాముండా ఆశయాలను కొనసాగించాలని ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ అధ్యక్షుడు సిడాం రాంకిషన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఎదుట ఉన్న విగ్రహం వద్ద బీర్సాముండా 142వ జయంతిని ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీడాం రాంకిషన్ మాట్లాడుతూ.. బీర్సాముండా ఆదివాసుల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఆదివాసీలు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. తమకు దక్కాల్సిన హక్కులు దక్కడం లేదని, కొంత మంది ఎస్టీ సర్టిఫికెట్లు తీసుకొని ఉద్యోగాలను పొందుతున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రధాన్ పురోహిత్ సంఘం ఉపాధ్యక్షుడు మేస్రం, కార్యదర్శి మాధవ్, గౌరవ అధ్యక్షుడు శంభు తదితరులు ఉన్నారు.

రాయి సెంటర్లే న్యాయ స్థానాలు

జిల్లా సర్ మేడీ మెస్రం దుర్గు



జెండా వద్ద పూజలు చేస్తున్న ఆదివాసీలు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ఆదివాసీల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించేందుకు రాయిసెంటర్లే న్యాయస్థానాలని రాయిసెంటర్ జిల్లాసార్‌మేడీ మెస్రం దుర్గు, ఐటీడీఏ ఏటీడబ్ల్యూఏసీ చైర్మన్ కనక లక్కేరావులు అన్నారు. ఆదివారం స్థానిక గుస్సాడీగుట్టలో రాయిసెంటర్ 31వ వార్షికోత్సవాన్ని వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయిసెంటర్ల ద్వారా ఇప్పటి వరకు చాలా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించారన్నారు. అలాగే ఆదివాసీల ఐక్యత కోసం రాయిసెంటర్ల మేడీలు పాటుపడుతున్నారన్నారు. అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు సిడాం తులసీరాం, ఏటీడబ్ల్యూఓ భాస్కర్, ఆత్రం భుజంగ్‌రావు, దేవ్‌రావు, జాకు, గోపిచంద్, చందన్, మాణిక్‌రావు, సూర్యభాను పాల్గొన్నారు.

కొత్త ఏడాది అందరికీ కలిసి రావాలి

కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చారులత



కేక్ కట్ చేస్తున్న చారులత

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ కలిసి రావాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చారులత అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో కేక్ కట్‌చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్త సంవత్సరం క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ గత సంవత్సరం పీడ జ్ఞాపకాలను పారద్రోలి కొత్త ఉత్సాహంతో అందరు కలిసి మెలిసి ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త పథకాలతో ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. పేద, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం సాగుతుందన్నారు. కావున ప్రజల మద్దతు ప్రభుత్వానికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రామారావు, దినేష్, వీరయ్య, మధు, ప్రేమ్‌దాస్, బంకట్‌లాల్, సోఫియాన్, నర్సయ్య, ప్రకాష్, కృష్ణ, సోను తదితరులున్నారు.

లబ్ధిదారులకు నచ్చిన భూములకే

'దళితబస్తీ'లో ప్రాధాన్యత

- జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి

భీంపూర్ :

నల్లరేగడి, సాగునీటి లభ్యత, విద్యుత్తు తదితర సౌకర్యాలు ఉన్న భూములకే దళితబస్తీలో ప్రాధాన్యత ఇస్తామని, లబ్ధిదారులకు పూర్తిగా సమ్మతమైతేనే అనంతర ప్రక్రియ కొనసాగిస్తామని ఆదిలాబాద్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. తాంసి మండలం హస్నాపూర్ శివారులో జేసీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, తహసీల్దార్ బడాల రాంరెడ్డితో కలిసి ఆదివారం దళితబస్తీకోసం భూములు పరిశీలించారు. ఈ పథకం కోసం ప్రభుత్వానికి పట్టాదారులు అమ్మటానికి దరఖాస్తు పెట్టుకోగా ఆ భూములను జేసీ పరిశీలించారు. పట్టాదారులు, లబ్ధిదారులతో మాట్లాడతామని సమంజసంగా ప్రభుత్వం ఇస్తున్న ధరలకు భూములు కొనుగోలు చేస్తామని వివరించారు. కూలీ కుటుంబాలను రైతు కుటుంబాలుగా మార్చే దిశలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం దేశంలో ఆదర్శమని జేసీ తెలిపారు. దళితబస్తీ లబ్ధిదారు కుటుంబాలు కష్టపడుతూ సిరులపంటలు పండించాలని ఆకాంక్షించారు. అధికారులతో వీఆర్వో సుశీల, సర్పంచి శోభ, లబ్ధిదారు కుటుంబాలు ఉన్నాయి.